క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన మహిళలు

గుత్తి: పట్టణంలో శనివారం 10, 11వ వార్డు(బండగేరి) లకు చెందిన టీడీపీ మహిళా కార్యకర్తలు, సానుభూతి పరులు సుమారు 150 మంది వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, పట్టణ,మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్‌యాదవ్, సీనియర్ నేత విశ్వనాథ్‌రెడ్డి, రామాంజి, మల్లికార్జున, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, నరేష్, కే వీ రమణ తదితరులు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

పంట నమోదు తప్పనిసరి

గార్లదిన్నె: పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పని సరిగా చేసుకోవాలని ఏడీఏ రవి పేర్కొన్నారు. శనివారం ఇల్లూరు, జంబులదిన్నెలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా ఏడీ మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్‌కు సంబంధించి 9,487ఎకరాలు, ఉద్యాన పంటలు 19,999 ఎకరాల్లో సాగు చేశారన్నారు. ఏఓ సోమశేఖర్ ,రైతులు పాల్గొన్నారు.

గేట్స్ విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన గేట్స్ విద్యార్థులు

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనలియర్ సివిల్ ఇంజనీరింగ్, ఎంబీఏ చదువుతున్న 13 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శనివారం కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎంఎల్ఏ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధులు యూసఫ్ అర్షద్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఒక్కొక్కరికీ వార్షిక వేతనం రూ.2.4 లక్షలు ఇవ్వనున్నారు. విద్యార్థులను గేట్స్ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వాణి, సీఎండీ రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తన్వీర్ అభినందించారు.

బెట్ట పరిస్థితులు నివారించండి



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ స్వాతి

గుంతకల్లు రూరల్: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల్లో బెట్ట పరిస్థితులను నివారించాలని ఏఓ స్వాతి రైతులకు సూచించారు. శనివారం దంచర్లలో పంట పొలాలను పరిశీలించారు. బెట్ట పరిస్థితుల నివారణకు పొటాషియం నైట్రేట్ (13.00.45) లేదా (19.19.19) మందును లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున కలుపుకుని పిచికారీ చేయాలన్నారు. యూరియాను లీటర్‌కు 10 గ్రాముల చొప్పున కలుపుకొని పిచికారీ చేయాలని సూచించారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

పెద్దపప్పూరు: కుమ్మెత గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు... నరసాపురం గ్రామానికి చెందిన రాజు, సుంకన్న పెద్దపప్పూరులో పూటుగా మద్యం సేవించి బైక్‌పై బయలుదేరారు. కుమ్మెత గ్రామ సమీపంలో ఎదురుగా బైక్‌పై వస్తున్న కంబగిరిని ఢీకొన్నారు. ఘటనలో రాజు, సుంకన్నకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108లో వారిని తాడిపత్రి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రీ సర్వే ప్రారంభం

పామిడి: సొరకాయలపేటలో శనివారం రీసర్వే ప్రారంభించారు. సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, పీసీ చైర్మన్ బోయ కుళ్లాయప్ప, మూలి లోక్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించండి



మాట్లాడుతున్న కమిషనర్ రవి

తాడిపత్రి అర్బన్: బడి ఈడు పిల్లలు, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి బడుల్లో చేర్పించాలని మున్సిపల్ కమిషనర్ జి.రవి ఆదేశించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విద్యా కార్యదర్శులు, వార్డు వలంటీర్లతో జిఈఆర్‌ఎస్‌పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం బడి బయటి పిల్లల సర్వేకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలనే నిబంధనను పక్కాగా అమలు చేస్తోందని వివరించారు. బడి బయట ఉన్న పిల్లల వివరాలను చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. ఎంఈఓ రామగోవిందరెడ్డి ఉన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

* గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



వైఎస్సార్ వర్ధంతిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.



తాడిపత్రి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

గుంతకల్లుటౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విప్లవాత్మక రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగ చేసి చూపిన ఘనత ఆ మహానుభావుడిదేనన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించిన ఆరోగ్యప్రదాత అని పేర్కొన్నారు. మహానేత అడుగుజాడల్లోనే ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నడుస్తున్నారన్నారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలను నాలుగేళ్లలో గడపగడపకూ చేర్చి ప్రజల మనస్సులను గెలుచుకున్నారన్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సుంకప్ప, మోహన్, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, నూర్‌నిజామి, జేసీఎస్ కన్వీనర్లు ఖలీల్, గోవింద్‌నాయక్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్‌సభ్యులు, వార్డు ఇన్‌ఛార్జ్‌లు, సచివాలయాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి చైర్‌పర్సన్ భవాని పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి: రూరల్ పరిధిలోని వైఎస్సార్ గ్రామీణ పార్కులో శనివారం ఉదయం వైఎస్సార్ విగ్రహానికి యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను కొనియాడారు. వైఎస్సార్ బాటలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల్లో ఆదరాభిమానాలు చూరగొంటున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, నాయకులు రాంశేఖర్, దూదేకుల బాబయ్య, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, రాంశేఖర్, గురుప్రసాద్‌రెడ్డి, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి శనివారం యాడికి సర్పంచు అనురాధ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ బతికే ఉన్నాడన్నారు. ఎంపీటీసీ సభ్యులు రామ్మోహన్, కోటి వెంకటరాముడు, వార్డు సభ్యులు రామచంద్ర, బాల పెద్దయ్య, మేకల శ్రీరాములు, ఎస్సీ సెల్ కన్వీనర్ శ్రీరాములు, కంబగిరి, రాముడు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో శనివారం వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు ప్రవీణ్‌కుమార్ యాదవ్, కమలాక్షమ్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గుత్తిలోని గాంధీ సర్కిల్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుత్తి ఆర్ఎస్‌లోని చంద్ర ప్రియనగర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు న జీర్, వాల్మీకి శివ, ఫరూక్, వరదరాజులు, కేవీ రమణ, ఫరూక్, సీనియర్ నాయకులు వీసీ దస్తగిరి, వెల్డింగ్ రవూఫ్, భీమలింగ, సుంకం రఫీక్, అజీజ్‌ఖాన్, ఎంసీ నాగరాజు, గోరా, సుధాకర్, విశ్వనాథ్‌రెడ్డి, నూర్ నాయక్, డిష్ అన్వర్, నారాయణ, ఓబుళయ్య, శ్రీనివాసులు,రాజన్న, జీపు రమణ , ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమలింగ పాల్గొన్నారు.

యల్లనూరు: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం బస్టాండు ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ భోగతి విజయ ప్రతాప్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఉప సర్పంచ్ సూర్యనారాయణ, హరిశ్చంద్రారెడ్డి, చిన్న ఓబులేసు(చేటప్ప), రంగనాథ్, రమణ, తాయన్న, శేఖర్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: గార్లదిన్నె, కల్లూరు, తలగాచిపల్లి, తిమ్మంపేట, మర్తాడులో శనివారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో బస్టాండు సర్కిల్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సరేంద్రరెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, పాలిఏకరి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పరంధామ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. జెడ్పీటీసీ భాస్కర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, సర్పంచ్ పార్వతి, మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్‌రెడ్డి, పూల నారాయణస్వామి, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కొర్రపాడు ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సాకే లక్ష్మీనారాయణ, రామచంద్రారెడ్డి, నాగ, పురుషోత్తం, ఈశ్వరయ్య, లచ్చి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం శింగనమలలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, సర్పంచ్ వెంకట్రాముడు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్లూరు: పుట్లూరు, కడవకల్లు, చెర్లోపల్లి, మడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: ఫయాజ్‌బాషా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ ఫయాజ్‌బాషా డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ రిజయాజ్ బాషా, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ మహబుబ్‌బాషా, నాయకులు బషీర్, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, జునైద్, నూర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నార్పల: బడుగుల హృదయాల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దెకుళ్లాయప్ప పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్‌వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. నాయకులు మునిరెడ్డి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వరదాయపల్లి, చీమలవాగుపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ రామిరెడ్డి, వరదాయపల్లి సర్పంచు వెంకటరాముడు, సీనియర్ నాయకులు ముచ్చుకోట అమర్‌నాథ రెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండల కేంద్రంలో శనివారం తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి భీమునిపల్లి రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పాశంరంగస్వామి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఏ.తిమ్మాపురం, రావులుడికి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు గుత్తిఅనంతపురం గోవర్ధన్‌రెడ్డి, దిమ్మగుడి మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, దేవమోహన్ రెడ్డి, జడ్ వీరారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకీ, సత్యంరెడ్డి, మేడిమాకులపల్లి ఎంపీటీసీ రాముడు, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, శివ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పామిడి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల ఆరాధ్య దైవమని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్నారు. శనివారం పామిడి, పాళ్యం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, జోజోడే కుమార్, రజాక్ వలి, అనుంపల్లి సూరి, సునిల్‌రెడ్డి, శివ, సంజీవ రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా బాంధవుడు వైఎస్సార్

* ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్లర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఆలూరు సాంబశివారెడ్డి, పైలా నర్సింహయ్య

శింగనమల: వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆదుకున్న ప్రజాబాంధవుడు డాక్టర్. వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం బుక్కరాయసముద్రం సమీపంలోని ముసలమ్మ కట్ట వద్ద వైఎస్సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అవిష్కరించారు. జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ పేదలకు పింఛన్లు, అర్హులైన వారందరికీ గృహాలు, విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం, ప్రమాదం జరిగిన వెంటనే వచ్చేవిధంగా 108 వాహనాలు, రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే రుణాలు అందించారని గుర్తు చేశారు. జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టుల నిర్మాణం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన పాలనలో వర్షాలు ఎప్పుడు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో కళకళలాడేవన్నారు. పేదవాడి గుండె చప్పుడు తెలిసినవ్యక్తినని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, జెడ్పీటీసీలు భాస్కర్, భోగాతి ప్రతాప్ రెడ్డి, ఎంపీపీలు సునీత, రాఘవరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమిరెడ్డి సునీత, వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, సర్పంచ్ పార్వతమ్మ, మండల కన్వీనర్లు, నాయకులు , సర్పంచ్‌లు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహా అవిష్కరణ సమయంలో కురిసిన వర్షం

వైఎస్సార్ విగ్రహావిష్కరణ సమయంలో వర్షం పడడం విశేషం. వర్షం కూడా బుక్కరాయసముద్రం నుంచి అనంతపురం వరకు మాత్రమే కురిసింది. అవిష్కరణ కార్యక్రమం మొత్తం వర్షంలోనే కొనసాగింది.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

* ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి లేని లోటు గతంలో స్పష్టంగా కనపడేదన్నారు. ఏపీలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆలోటు తీరిపోయిందన్నారు. వైఎస్సార్ పాలనను సీఎం వైఎస్ జగన్ మరిపించారన్నారు. వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు మన్ననలు పొందారన్నారు. తండ్రి అడుగుజాడల్లో అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రతి ఇంటికి పెద్దకొడుకులా అండగా నిలిచారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న సిఎం.వైఎస్.జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రంగనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, నాయకులు హరినాథ్ రెడ్డి, బాబా తదితరులు పాల్గొన్నారు.



నార్పల: భోజన ప్యాకెట్లు అందిస్తున్న మిద్దె కుళ్లాయప్ప



పెద్దపప్పూరు: వరదాయపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దవడుగూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



యాడికి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



గుత్తి: వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



యల్లనూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి



గార్లదిన్నె: వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



బీకేఎస్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



శింగనమల: వైఎస్సార్‌కు జోహార్లు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫయాజ్‌బాషా, నాయకులు



పామిడి : వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

జగనన్నకు దీవెనలందించండి



పింఛన్ సొమ్మును అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: సంక్షేమ రథసారథి ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి చల్లని దీవెనలందించాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పింఛన్‌దారులను కోరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా గుంతకల్లులో 261, మండలంలో 133 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులకు లంచాలు ముట్టజెప్పందే పింఛన్ మంజూరయ్యేవి కాదన్నారు. కానీ జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులందరికీ వలంటీర్ల ద్వారా సూర్యోదయానికి ముందే పింఛన్ సొమ్మును అందిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్. భవాని, ఎంపీపీ మాధవి, ఎంపీడీఓ వెంకటరమణ, మెప్మా టీపీఆర్ఓ మోహన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిల్డింగ్ పడికట్లు కూలి కార్మికుడి మృతి

రాజంపేట : చుండువారిపల్లె జగనన్న కాలనీలో బిల్డింగ్ పడికట్లు పడి వడ్డె నారాయణ(58) అనే భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. శనివారం మధ్యాహ్నం వరకు పని చేసి పడికట్ల కింద నిద్రపోతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడు అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

గుంతకల్లుటౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న 33వ వార్డు బెంచికొట్టాలకు చెందిన వీరమ్మ అనే మహిళకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళకు ఎమ్మెల్యే నగదు అందించారు.

స్వచ్ఛంద సేవకులకు సన్మానం

గుత్తి: స్థానిక నిజామి షాదీఖానాలో శనివారం రెడ్ ప్లస్ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షెక్షావలి ఆధ్వర్యంలో రాయలసీమ ప్రాంతంలోని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సేవకులను సన్మానించారు. తెలుగు కమెడియన్ భూపతి రాజు గౌతమ్ రాజు, జేవీపీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ 100 మందిని సత్కరించారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని రాఘవేంద్రస్వామి మఠంలో ఆరాధనోత్సవాలు శనివారం ముగిశాయి. స్వామి బృందావనాన్ని తులసీ, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం స్వామిని రథంలో ఉంచి ఊరేగించారు. వసంతోత్సవంలో భక్తులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

యాడికి: రాయలచెరువు గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయం పున: నిర్మాణానికి సర్పంచు తలారి అరుణ శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న చెన్నకేశవ స్వామి దేవాలయం పున: నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రభుత్వం నుంచి రూ.కోటి నిధులు మంజూరు చేయించారన్నారు. ఆలయ ధర్మకర్త శివకుమార్, అనిల్‌కుమార్, నాగేష్ పాల్గొన్నారు.

బైక్ నుంచి పడి మహిళకు గాయాలు

గుత్తి రూరల్: జక్కలచెరువు గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారిపై బైక్‌లో నుంచి పడి ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గుత్తికి చెందిన నాగరత్నమ్మ తన కుమారుడితో కలసి యాడికి మండలం కోన గ్రామానికి పని నిమిత్తం వెళ్లింది. అక్కడ పని ముగించుకొని బైక్‌పై గుత్తికి వస్తుండగా జక్కలచెరువు గ్రామ శివారులో నాగరత్నమ్మ బైక్‌పై నుంచి జారి కింద పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం 108లో గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం అనంతపురంకు తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంటల నమోదు పూర్తి చేయండి

గుత్తి: రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి ఈక్రాప్ నమోదు, ఈకేవైసీ లను త్వరగా చేయించాలని ఏఓలను ఏడీఏ వెంకటరాముడు ఆదేశించారు. పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో శనివారం గుత్తి డివిజన్‌లోని గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, శింగనమల, యాడికి మండలాల వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పొలంబడి క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఏఓలు ముస్తాక్ అహ్మద్, మల్లీశ్వరి, లీనా వసుంధర, అన్వేష్ కుమార్, రజిత పాల్గొన్నారు.

ఏటీఎం దొంగల అరెస్టు

గుత్తి: పట్టణంలోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో ఓ మహిళ ఏటీఎం కార్డు మార్చి రూ.10 వేలు అపహరించిన ఘటనలో హర్యానాకు చెందిన ముగ్గురు దొంగలను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. గత నెల 31న తొండపాడు గ్రామానికి చెందిన పెద్దక్క అనే మహిళ ఎస్‌బీఐ ఏటీఎంలో కార్డు ద్వారా డబ్బు డ్రా చేస్తున్న సమయంలో హర్యానాకు చెందిన కొందరు కేంద్రంలోకి వచ్చి పెద్దక్కను ఏమార్చి ఆమె ఏటీఎం అసలు ఏటీఎం కార్డు దొంగలించి రూ. 10 వేలు నగదును డ్రా చేసుకుని పరారయ్యారు. స్థానికుల సాయంతో సత్యేందర్ సింగ్ అనే దొంగను పట్టుకుని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కారులో పారైన వారిలో ప్రదీప్, కిర్షన్‌ను కర్నూలు టోల్ గేట్ వద్ద అదే రోజు అదుపులోకి తీసుకుని కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గుత్తి పోలీసులకు అప్పగించారు. నిందితులను జడ్జి ఎదుట హాజరు పర్చగా రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ వెంకటరామిరెడ్డి చెప్పారు.

మద్యం ధ్వంసం

తాడిపత్రి: తాడిపత్రి పరిధిలోని పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని శనివారం సాయంత్రం సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, డీఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. 266 లీటర్ల మద్యం, 118 లీటర్ల నాటుసారా ధ్వంసం చేసినట్లు డీఎస్పీ తెలిపారు. రూరల్ సీఐ లక్ష్మీకాంతరెడ్డి, ఎస్ఐ మహమ్మద్ గౌస్, సెబ్, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.